క్లుప్తంగా

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

టెక్కలి: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 162 మంది బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సీఎంఎస్ ఎక్స్‌లెన్స్ సెంటర్‌లో 'బిల్డింగ్ డ్రాఫ్టింగ్ యూజింగ్ ఆటోకాడ్' అనే అంశంపై ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం రూరల్: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు గ్రామం గుడ్డిభద్ర కొజ్జిరియాకు చెందిన గేదెల లక్ష్మి ఆర్థికంగా బాధపడుతోంది. తేలుకుంచి గ్రామానికి చెందిన యువభారత్ సేవా ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఆమెకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు ఐదు వేల రూపాయ లు నగదును అందజేసి మానవత్వం చాటుకున్నారు.

కలెక్టర్ దృష్టికి ఎర్రగోవిందపుట్టుగ బాధితుల సమస్య


బాధితులకు సాయాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: కవిటి పంచాయతీ ఎర్రగోవిందపుట్టుగ జంక్షన్‌లో మర్రిచెట్టు పడిపోవడంతో ఇళ్లు ధ్వంసమైన బాధితుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. బాధితులను బుధవారం పరామర్శించారు. స్థానికులు ప్రమాదం జరిగిన తీరును ఆయనకు వివరించారు. తనవంతుగా బాధితులకు ఎమ్మెల్సీ రామారావు రూ.4,000, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి రూ. రెండు వేలు అందించారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

ఇచ్ఛాపురం రూరల్: బలరాంపురం మండల ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 160 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థులు విద్యోపకరణలు పంపిణీ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సి.సూర్యప్రభాకరరావు మాట్లాడుతూ.. తాము చదువుకున్న బడి రుణం తీర్చుకునేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తారకేశ్, ఢిల్లేష్, లక్ష్మణ్, రాజు, కాకయ్య, ఉపాధ్యాయులు నీలవేణి, శేఖర్, గౌరిలు పాల్గొన్నారు.

జీవో 1108 రద్దు చేయాలి

సంతబొమ్మాళి: కాకరాపల్లి థర్మల్ ప్లాంట్‌కు చెందిన 1108 జీవోను రద్దు చేయాలని థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. థర్మల్‌కు వ్యతిరేకంగా వడ్డితాండ్రలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంలో 13 ఏళ్లు పూర్తి చేసుకున్నాయి. ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తువేయాలని, తంపరను మత్స్యకారులకు చేపలు వేటకు లీజుకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు తాండ్ర ప్రకాశ్, ఎం.నర్సింగరావు, ఎస్.రాజారావు, ఎస్.వెంకటరావు, శిమ్మ సోమేష్, హన్నురావు, కారుణ్య ఖత్రో, మండల గన్ను ఉన్నారు.

డిజిటల్ చెల్లింపులు అమలు చేయాలి


మాట్లాడుతున్న ఐ.వి.రమణ

పలాస: పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని తక్షణమే అమలు చేయాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు.

నేడు కౌన్సిల్ సభ్యులతో సమావేశం

కాశీబుగ్గ: స్థానిక మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో గురువారం ఉదయం 11 గంటలకు కాశీబుగ్గ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు సమావేశం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాలరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లులు, కో–ఆప్షన్ సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు. పలాస ఎగ్జిక్యూటివ్ అథారిటీ మౌఖిక ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

కవిటి: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పంచాయతీలో సంపద కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

సీఎం జగన్ పాలనలోనే సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కేసరపడలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సమన్వయకర్త సాయిరాజ్

కంచిలి:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే పూర్తిస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందుతున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కేసరపడ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌తో కలిసి బుధవారం సాయంత్రం నిర్వహించారు.

గ్రామ సచివాలయం వద్ద స్థానికంగా వచ్చిన నిధులు, అభివృద్ధి పనుల జాబితాను ప్రదర్శించడంతో వాటిని ప్రజల కు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని అక్కడికక్కడే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, స్థానిక సర్పంచ్ కప్పల చంద్రమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మెండ హేమావతి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరెడ్డి, డిప్యూ టీ తహసీల్దార్ డి.సంతోష్, పార్టీ నేతలు కప్పల యుగంధర్, మెండ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘనంగా నివాళి


కాశీబుగ్గ: వాజ్‌పేయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

కాశీబుగ్గ: భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పేయి ఐదో వర్ధంతి కార్యక్రమాన్ని పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ మైదానంలో బీజేపీ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అమ్మ ఆశ్రమ అధిపతి రామానందస్వామి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలక్రిష్ణ, నాయకులు పాలవలస వైకుంఠరావు, వైశ్యరాజు మోహనరావు, చింతా లోకనాథం, మీశ ప్రసాదరావు, జోగారావు, నర్తు రామారావు, కొత్తకోట జనార్దన, హనుమంతు రామారావు, కొళ్ల రాజారావు, తామాడ ఉమామహే శ్వరరావు, ఆటో, ఫ్రూట్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పలాస: బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సామాజిక కార్యకర్త కిక్కర ఢిల్లీరావు నగదు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన తన తండ్రి కామేశు జ్ఞాపకార్థం విద్యార్థినులు మద్దిల యోగేశ్వరి, నెయ్యిల స్వర్ణ, అంపోలు వాగ్దేవిలకు నగదు బహుమతులను అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయుడు బుద్ధ వెంకటరమణ జ్ఞాపకార్థం తెప్పల చరిష్మా, బత్తిన గేయ, రాపాక తేజస్వినిలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రీడల ఉపాధ్యాయుడు రాంజీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సార జోగారావు, సర్పంచి తామాడ మదన్, ఎంపీటీసీ సభ్యుడు మద్దిల పాపారావు, తామాడ త్రిలోచనరావు, మద్దిల రామారావు, పోతనపల్లి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి


పనుల్ని పరిశీలిస్తున్న మృత్యుంజయరావు

కంచిలి: నాణ్యతతో కూడిన భవన నిర్మాణ పనుల్ని కాంట్రాక్టరు చేపట్టాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు సూచించారు. మకరాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గుడియా వీధిలో సుమారు రూ. మూడు లక్షల అంచనా వ్యయంతో ఎంపీపీ జనరల్ ఫండ్‌తో నిర్మిస్తున్న సామాజిక మండపం నిర్మాణ పనుల్ని బుధవారం పరిశీలించారు. ఇక్కడ చేపడుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయని కితాబిచ్చారు. త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. ఆయనతోపాటు ఎలుసూరి అప్పారావు, సచివాలయ కన్వీనర్ శమళ్ల రాంబాబు, వజ్జ వేణు, గుడియా కిరణ్, పిఆర్ టెక్నికల్ అసిస్టెంట్ చరణ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ


సరుకులు అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు

టెక్కలి: టెక్కలి పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పలువురు నిరుపేదలకు బుధవారం నిత్యావసర సరుకులు అందజేశారు. మార్నింగ్ వాకింగ్ ఫర్ పూర్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా ఏడు కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, 20 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎటువంటి ఆసరా లేక ఇబ్బందులు పడుతున్న వారి సమాచారం తెలియజేస్తే ఆయా కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్, సభ్యులు పి.రమేష్, జగదీష్ పారిడా, డి.పూర్ణాచారి, మున్నా, వీరభద్రం, ఢిల్లేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అండగా నిలిచిన 'మేమున్నాం'


సాయం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

కంచిలి: మండలంలోని జలంత్రకోట గ్రామానికి చెందిన అభిరామ్ గౌడో కరోనా సమయంలో మృతి చెందారు. దీంతో ఆయనపై ఆధార పడిన భార్య, ముగ్గురు కుమార్తెలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మృతుడు అభిరామ్ గౌడె స్నేహితులు, 'మేమున్నాం' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు స్పందించారు. తమ స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని భావించి పది వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని స్నేహితుని భార్యకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మేమున్నాం సంస్థ అధ్యక్షుడు టి.క్రిష్ణారావు, ఉపాధ్యక్షుడు టి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్, కోశాధికారి పి.రాము, సభ్యులు బత్తుల శంకర్, మడ్డు తిరుపతిరావు, కె.కొండలరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు, నాయకులు

నందిగాం: సెర్ప్‌లో పని చేస్తున్న సీసీలు, ఉద్యోగులకు 23 శాతం ఫిట్‌మెంట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీనికి కృతజ్ఞతగా సీఎం జగన్ చిత్రపటానికి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో వెలుగు ఏపీఎం నీలవేణి, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావుతో పాటు పలువురు సీసీలు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చిన్ని జోగారావు, రోణంకి ధర్మారావు, బొమ్మాళి గున్నయ్య, కణితి నారాయణమూర్తి, బొంగి హనుమంతురావు, దీర్ఘాశి క్రిష్ణారావు, తమిరె దేవేంద్ర, రోణంకి బాబూరావు ఉన్నారు. కాగా వెలుగులో పని చేస్తున్న సీఎఫ్‌లకు ఉద్యోగ భద్రత కల్పించే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని పేరాడ తిలక్‌ను కోరారు.

ఓటర్ల సర్వేకు సహకరించాలి


మాట్లాడుతున్న సుమబాల

ఇచ్ఛాపురం రూరల్: బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటరు సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు ఎం.సుమబాల అన్నారు. బుధవారం ఆమె ఇచ్ఛాపురంలోని తన కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతానికి తమ సిబ్బంది 87 మంది మృతులను మాత్రమే గుర్తించారని.. వాటిని నిర్ధారించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందన్నారు. ఓటరు చేర్పులు, మార్పులు, తొలగింపులపై సంబంధిత పోలింగ్ పరిధిలో సర్వే నిర్వహించిన బీఎల్‌వోల వద్ద గల జాబితలో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లు నిర్ధారించిన పిదప వాటిని క్రోడీకరించి నమోదు చేయడం జరుగుతోందన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరి, కౌన్సిలర్లు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణ తొలగించాలని వినతి


తహసీల్దార్ హైమావతికి వినతి పత్రం అందజేస్తున్న జె.మాణిక్యపురం గ్రామస్తులు

కంచిలి: జలంత్రకోట పంచాయతీ కేంద్రం నుంచి జె.మాణిక్యపురం గ్రామానికి ఉన్న రహదారిని జలంత్రకోట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు ఆక్రమించి అన్యాక్రాంతం చేయాలని ప్రయత్నిస్తున్నారని, దీన్ని ఆపేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు గ్రామస్తులంతా కలిసి స్థానిక తహసీల్దార్ ఎస్.హైమావతిని బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రహదారిని వీరు జేసీబీతో తొలగించి, గ్రామస్తులకు ఎటువంటి రవాణా సౌకర్యం లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా గ్రామంలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు రోడ్డును తవ్వేసి మరల, ఆ మట్టిని రోడ్డుకు అడ్డంగా వేసి గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు లొఖొనోసాహు తదితరులు తహసీల్దార్, ఎస్సై ఎస్.బాలరాజులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల సమస్యను విన్నటువంటి తహసీల్దార్ హైమావతి గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

హరిజన పదాన్ని తొలగించాలి

సోంపేట: కేంద్ర ప్రభుత్వం హరిజన అనే పదాన్ని తొలగించిన నేపథ్యంలో హరిజన వీధి పేరును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జైభీమ్ సేన సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో బెందాళం వెంకటరమణకు బుధవారం వినతి పత్రం అందజేశారు.

నవరత్నాలతో నవశకం

- టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కస్తూరిపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలతో నవశకం మొదలై గడపగడపలో సంతోషం కనిపిస్తోందని టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కస్తూరిపాడు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారుల జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకువచ్చాయో అడిగి తెలుసుకున్నారు. దువ్వాడ వాణి కుమార్తె డాక్టర్ హైందవి కూడా తల్లికి తోడుగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం చేశారు. సర్పంచ్ గురివెల్లి గోవిందరావుతో పాటు కొందరు గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ.. కస్తూరిపాడు గ్రామంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తామంతా వైఎస్ జగన్ వెంటే ఉన్నామన్నారు. తమ గ్రామానికి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమస్యపై స్పందించిన వాణి నీటిపారుదల శాఖ ఎస్ఈతో మాట్లాడి పథకం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, పీఏసీ ఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, సచివాలయం కార్యదర్శి ఎస్ఎస్ చైతన్య, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, బొడ్డు వెంకటరమణ, నేతింటి అప్పలస్వామి, పంకు సింహాచలం, తర్ర కామినాయుడు, వాన ఆదినారాయణ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి జి.గభూషణరావు, కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, సింగూరు నారాయణరావు, మొజ్జాడ శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

మోసకారి చంద్రబాబును ప్రజలు నమ్మరు

మహాశక్తి అంటూ మరో ఘరానా మోసానికి చంద్రబాబు తెరలేపారని..అయితే నిత్యం మోసం చేసే ఆయన్ని ప్రజలు నమ్మరని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, టెక్కలి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కస్తూరిపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, అలాగే ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో మహిళలను చంద్రబాబు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండడంతో మ్యానిఫెస్టో పేరుతో టీడీపీ కొత్త డ్రామాకు తెరలేపారన్నారు. చెప్పింది చేసే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలన పేరుతో విధ్వంసానికి పూనుకున్నారన్నారు. చంద్రబాబు, అచ్చెన్నాయుడుల మాటలను ఎవరూ నమ్మరన్నారు. మాటకు నిలబడి ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారన్నారు.

ఇంద్రవేణికి మద్దతుగా వాణి ప్రచారం

నందిగాం: అన్నాపురం సర్పంచ్ అభ్యర్థినిగా బరిలో ఉన్న బార్నాన ఇంద్రవేణికి ప్రతిఒక్కరూ తోడుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కోరారు. ఇంద్రవేణికి మద్దతుగా బుధవారం నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఇంద్రవేణికి కేటాయించిన మంచం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భర్త మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెకు అండగా నిలవాలని కోరారు. ప్రచారంలో దువ్వాడ హైందవి, మడపాల సంజీవరావు, బార్నాన బాబూరావు, యర్ర చక్రవర్తి, జడ్యాడ జయరాం, తమిరె బలరాం, మడపాల తిరుపతిరావు, బాలక మదు, బార్నాన బాలక్రిష్ణ, రేగల కూర్మారావు, సైలాడ లావన్న, దీర్ఘాశి క్రిష్ణారావు, తమిరె ఫాల్గుణరావు, కణితి నారాయణ మూర్తి ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం


కవిటి: సత్కారం పొందిన ఉపాధ్యాయులు


కంచిలి: ఎంఈవో-2గా పదోన్నతి పొందిన చిట్టిబాబును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కవిటి: నెలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి ఇటీవల పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి చేసిన సేవలను ఎంఈఓ ధనంజయమజ్జి కొనియాడారు. ఇన్‌చార్జి హెచ్ఎం నర్తు గంగయ్య పాల్గొన్నారు.

కంచిలి: జలంత్రకోట, మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు బుధవారం సాయంత్రం సన్మానించారు. జలంత్రకోటలో శివరాంబెహరా, జయరాంప్రధానోలు బదిలీపై వెళ్లగా, ఈ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసిన కె.చిట్టిబాబు ఎంఈవో–2గా పదోన్నతి పొందారు. వీరిని పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ మిశ్రా ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వట్టి వసంతరావు అధ్యక్షతన బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, పీడీ మహమ్మద్ వజీర్, శ్రీనివాసరావులను సన్మానించారు.

సంక్షిప్తంగా...

మామిడిపల్లిలో ఉచిత వైద్య శిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పలాస: మామిడిపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సునీల్ రోగులకు మధుమేహం, బీపీ, సీరం క్రియేటిన్ (మూత్ర పిండాలు) పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఏఎన్ఎం తెప్పల ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్ఎస్ ఎస్.పావని, ఆశవర్కరు ఎం.జ్యోతి, బి.లోకేష్ పాల్గొన్నారు.

డ్యాన్స్ పోటీల్లో సుదీష్ణకు ప్రథమ స్థానం


బహుమతితో సుదీష్ణ

పలాస: పలాస మండలం బొడ్డపాడు జెస్సీ ఈవెంట్స్ బృందం కళాకారిణి సుదీష్ణకు తెలంగాణలో మంగళవారం జరిగిన తెలంగాణా తెలుగు భాషా సాంస్కృతిక వేదిక నేషనల్ డ్యాన్స్ పోటీల్లో ప్రథమ స్థానం లభించింది. ఈమె సోలో విభాగంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేసి ప్రేక్షలను అబ్బుర పరిచింది. భాషా సాంస్కృతిక వేదిక ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో సుదీష్ణ పాల్గొని తన ప్రతిభను చాటుకుంది. జెస్సీ ఈవెంట్స్ కళాకారులు ఆమెను అభినందించారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం


యుగంధర్‌కు సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన కణితూరు వీఆర్వో పేరాడ యుగంధర్, కాపుతెంబూరు క్షేత్రసహాయకుడు పోలాకి లక్ష్మీనారాయణలను బుధవారం సన్మానించారు. నందిగాంలో జరిగిన కార్యక్రమంలో పేరాడ యుగంధర్‌కు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో, కాపుతెంబూరులో సర్పంచ్ పోలాకి మోహనరావు ఆధ్వర్యంలో క్షేత్రసమాయకుడు లక్ష్మీనారాయణను సచివాలయ సిబ్బంది సత్కరించారు.

మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం


మాట్లాడుతున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలోని డైలీ మార్కెట్‌ను అందరి సహకారంతో మోడల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలక కార్యాలయ కౌన్సిల్ సమావేశ మందిరంలో అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపర్చిన మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన ఎనిమిది అంశాలను చర్చించగా.. వీటిని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. రూ. 44 లక్షలతో మెయిన్ రోడ్డులో సెంటర్ లైటింగ్, హౌసింగ్ కాలనీలో రూ. 4.7 కోట్లతో మౌలిక వసతుల కల్పన, పట్టణంలో పెరిగిపోతున్న కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు.

19న ఫొటోగ్రాఫర్స్ డే


సీఐ శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సంఘ సభ్యులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సృష్టి, ఐక్యత ఫొటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఫొటోగ్రాఫర్స్ డే నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు సవర లక్యా తెలిపారు. కాశీబుగ్గ షణ్ముఖబిందు కల్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమానికి సభ్యులంతా హాజరు కావాలని కోరారు. కాగా ముఖ్యఅతిథిగా కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావును బుధవారం కలిసి ఆహ్వానించారు. సంఘ నాయకులు సంపతిరావు జయరాం, నూకల హేమసుందర్, బర్ల బాలు ఉన్నారు.